క్లుప్తంగా

మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం

చౌటుప్పల్: ఖమ్మంలో జరగనున్న విశ్వరూప మహాసభకు వెళ్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు శనివారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాగతం పలికారు. వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి, నాయకులు బోయ శ్రావణ్‌కుమార్, కిరణ్‌కుమార్ నిరంజన్, సంపత్, పవన్, జోసెఫ్, ప్రకాష్, సంతోష్ ఉన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

బీబీనగర్ : ప్రభుత్వ పాఠశాలల పని వేళలు మార్చాలని ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు లింగయ్య, సుధర్మారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వీరబ్రహ్మం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదవాలి



పురస్కారాలు అందజేస్తున్న ప్రతినిధులు

చౌటుప్పల్ : విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదవాలని పద్మశాలీ మహాజన సంఘం అధ్యక్షుడు బడుగు యాదగిరి అన్నారు. 2022- 23 పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం స్థానికంగా పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో పద్మజ్యోతి అవార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో మిర్యాల శివరంజని, పెద్ది జగదీష్, ప్రసాద్‌రావు, గోశిక బాలనర్సింహ, బడుగు శ్రీరాములు, గోశిక బాలరాజు, భావనాఋషి, బడుగు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఆంక్షలు తొలగించాలి

భువనగిరిటౌన్: సాధారణ భవిష్య నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలని కోరుతూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న లోన్లు, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, లింగయ్య, కృష్ణ, సత్తిరెడ్డి, కమలాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలి

గుండాల: విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ శ్రీధర్ అన్నారు. శనివారం గుండాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణితంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఉపాధ్యాయుడు విద్యా బోధనలో మెలకువలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్, ఆర్పీలు గుత్త చిత్తరంజన్, నాగటి వెంకటేష్ తదితరులున్నారు.

మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలి

ఆలేరురూరల్: మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జంగ శరళ, పూలమ్మ, నాగమణి, లక్ష్మి, అలియా బేగం, కళ్యాణి, పరుశరాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ

భువనగిరిటౌన్: మణిపూర్ ఘటనను ఖండిస్తూ శనివారం భువనగిరి పట్టణంలో పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు వల్లూరి జాన్‌ప్రసాద్, కొండమడుగు దినకర్, జాన్, పాల్ రాజ్ అరుణ్ సుధాకర్ తిప్పిలి, జయ ప్రకాష్, డానియల్ సైమన్ జాన్సన్ ఉన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు



జైనపల్లిలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

బీబీనగర్: మండలంలోని జైనపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీకంఠ మహేశ్వర స్వామి బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలను ఉరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల మల్లేశం, మాజీ సర్పంచ్ అంజయ్యగౌడ్, నాయకులు చంద్రమౌళి, వెంకటేష్, భిక్షపతి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

11 ఏళ్లయినా ఇంటి నంబర్లేవీ?

- భువనగిరిలోని ఇందిరమ్మ కాలనీలో ఇళ్లకు కేటాయించని నంబర్లు
- ఆదాయం కోల్పోతున్న మున్సిపాలిటీ



ఇందిరమ్మ కాలనీ

భువనగిరిటౌన్: 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని నిరుపేదలకు సొంతిల్లు నిర్మించి ఇచ్చేందుకు భువనగిరి మున్సిపాలిటీలో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేశారు. ఇందులో అధికారికంగా 750 ప్లాట్లు ఉండగా ప్రస్తుతం అనధికారికంగా వెయ్యికి పైగా పెరిగాయి. ఇందులో 500 వరకు ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టారు. అయితే 11 ఏళ్లు అవుతున్నా ఇప్పటివరకు ఈ ఇళ్లకు నంబర్లు కేటాయించలేదు.

ఆదాయం కోల్పోతున్న మున్సిపాలిటీ..

పట్టణంలో ఇంటి పన్ను సుమారు మూడింతలు పెరిగింది. ఈ పన్ను ద్వారా మున్సిపాలిటీకి భారీ ఆదాయం సమకూరుతోంది. కానీ ఇందిరమ్మ కాలనీలో గల 500 ఇళ్లకు ఇంటి నంబరు లేకపోవడంతో ఆ ఇళ్ల యజమానులు ఇంటి పన్ను కట్టడం లేదు. కనీసం తాత్కాలిక నంబర్లు కేటాయించాల్సి ఉన్నా అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతోంది. ఇదిలా ఉండగా.. కాలనీ ఏర్పాటు చేసే సమయంలో పార్కు నిర్మించేందుకు ప్రత్యేకంగా స్థలం కూడా వదిలారు. ఇప్పటి వరకు ఈ స్థలంలో పార్కు చేయకపోవడంతో కొంత మంది దీనిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

తాత్కాలిక నంబర్లు కేటాయిస్తాం



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో ఇంటి నంబర్లు లేని విషయం నా దృష్టికి రాలేదు. ఇప్పటికే కొంత మంది మున్సిపాలిటీ కార్యాలయానికి వస్తే వారికి నంబర్లు జారీ చేయడం జరిగింది. వెంటనే కాలనీని సందర్శించి ఇంటి పన్ను వసూళ్లు చేసి ఇంటి నంబర్లు కేటాయిస్తాం. ఇంటి నంబర్ కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలి.

– నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

ఆలేరురూరల్: పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో నార్ముల్ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆలేరు నియోజకవర్గ స్థాయి పాల సంఘం నూతన అధ్యక్షుల పరిచయ వేదికలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంతోపాటు అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. మదర్ డెయిరీ చైర్మన్ మాట్లాడుతూ పాడి రైతులకు లీటరుకు రూ.3 ప్రోత్సాహం అందిస్తుందన్నారు. సంస్థను లాబాల బాటలో తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన పాలసంఘం అధ్యక్షులను సన్మానించారు. కార్యక్రమంలో నార్ముల్ మదర్ డెయిరీ పాలకవర్గం సభ్యులు దొంతిరి సోమిరెడ్డి, గాల్‌రెడ్డి, చింతలపురి వెంకటరామిరెడ్డి, కందుల అలివేలు, గొల్లపల్లి రామ్‌రెడ్డి, కస్తూరి పాండు, కృష్ణ, శ్రీశైలం, భిక్షపతి, ఇందిర, పాలసంఘం చైర్మన్లు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలకు పరిష్కారం చూపాలి



మాట్లాడుతున్న అధికారులు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ తండ మంగమ్మ అధ్యక్షతన జరిగింది. పంచాయతీ సిబ్బంది సమ్మెలో ఉండడంతో గ్రామాల్లో చెత్తా చెదారం పేరుకుపోతుందని పారుపల్లి, సింగారం సర్పంచ్‌లు లగ్గాని రమేష్ గౌడ్, జామ యాదయ్య తెలిపారు. వాటర్ ప్లాంట్‌లకు సంబంధించి విద్యుత్ బిల్లుల చెల్లింపులపై విద్యుత్‌శాఖ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆత్మకూరు(ఎం) సర్పంచ్ జన్నాయికోడె నగేష్ తెలిపారు. పల్లెర్లలో మిషన్ భగీరథ పనులు పూర్తికాలేదని సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. పల్లె వెలుగు బస్సులను పెంచాలని పారుపల్లి సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్ కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, ఎంపీడీఓ బండారి యాదగిరి, ఏపీఓ రమేష్, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలని వినతి



మంత్రి హరీశ్‌రావును కలిసి విన్నవిస్తున్న పోచంపల్లి చేనేత నాయకులు

భూదాన్‌పోచంపల్లి: చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోచంపల్లికి చెందిన చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి హరీశ్‌రావును కలిసి కోరారు. ఈమేరకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రస్తుతం చేనేత వస్త్రాల కొనుగోళ్లు మందగించడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, రుణమాఫీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పేరుకుపోయిన చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, చేనేతకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని, పేటెంట్ హక్కు కల్గిన పోచంపల్లి ఇక్కత్‌వస్త్రాలు మిల్లులలో ప్రింట్ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు కొట్టం కరుణాకర్‌రెడ్డి, చేనేత నాయకులు పాలాది యాదగిరి, వలందాస్ ప్రవీణ్, కలకుంట్ల రమేశ్, భోగ గణేశ్, తుమ్మ అంబదాసు, గోవర్ధన్ తదితరులున్నారు.

నేత కార్మికులను ఆదుకోవాలి

మోత్కూరు : చేనేత కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శనివారం నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా చేనేత సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా చేనేత కార్మికులకు ఇచ్చిన యారన్ సబ్సిడీ నగదు బదిలీ, చేనేత బీమా వయసు 75 సంవత్సరాలకు పెంపు, చేనేత రుణమాఫీ లాంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఉపాధి కోల్పోతున్న కార్మికులు ఈ నెల 7న జరిగే జాతీయ చేనేత దినోత్సవ సంబరాలు ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. చేనేత సంఘాల ఎన్నికలు జరిపించి నిల్వ ఉన్న దుస్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు చింతకింది సోమరాజు, జెల్ల గణేష్, వడ్డేపల్లి లక్ష్మణ్, పసునూరి వీరయ్య, జెల్ల శాంతమ్మ, లక్ష్మి, జెల్ల పల్లవి, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు సైకిల్ యాత్ర



సైకిల్‌యాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరిటౌన్: విద్యారంగం సమస్యల పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణకు శనివారం భువనగిరి నుంచి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టే రాష్ట్ర వ్యాప్త సైకిల్ యాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యాత్రకు ప్రజలు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత ఎస్ఎఫ్ఐ యాత్ర టీం సభ్యులు చింతల శివ, లావుడియా రాజు, వేముల నాగరాజు, ఈర్ల రాహుల్ మేకల జలందర్, బుగ్గ ఉదయ్, పుట్ట ఉదయ్, పెరిక రాజేష్, వంశీ సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

వలిగొండ: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆ పార్టీ సీనియర్ నాయకుడు రామాంజనేయు గౌడ్ అన్నారు. శనివారం వలిగొండ మండలంలోని వేములకొండలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్తిరెడ్డి, రాంరెడ్డి, రాములు, సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న శోభన్

యాదగిరిగుట్ట: ఢిల్లీ రైతాంగ ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ డిమాండ్ చేశారు. శనివారం యాదగిరిగుట్టలోని ఆండాల్ సదనంలో నిర్వహించిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల డిమాండ్ల సాధనకు మరో ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు- 2020ను రద్దు చేయాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని ఓడిస్తామని హెచ్చరించారు. ఈ నెల 11న ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపు మేరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'రాష్ట్ర సదస్సు' నిర్వహించనున్నట్లు చెప్పారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నరసింహులు, బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, దూడ యాదిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, దోడ యాదిరెడ్డి, కందాడి సత్తిరెడ్డి, ఆనంద్, రాకల శ్రీశైలం తదితరులున్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

భువనగిరి: గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అసెంబ్లీ ముట్టడికి భువనగిరి బయలుదేరిన ఎన్ఎస్‌యూఐ నాయకులను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్, ఎండీ మసూద్, బొజ్జ రవితేజ, బుగ్గ రమేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: నిరుద్యోగుల కోసం అసెంబ్లీ ముట్టడి పిలుపునిస్తే యువజన కాంగ్రెస్ నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగాని ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం మోటకొండూర్ మండల కేంద్రంలో వారు నిరసన తెలిపారు. కార్యక్రమంలో అశోక్, మహేందర్, మహేష్, సాగర్, సంజీవ్ పాల్గొన్నారు.

మోత్కూరు: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శనివారం మోత్కూరులో యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల సురేష్, గుండు శ్రీనులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

రాజాపేట: ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకులను పోలీసులు శనివారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వారిలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ముడవత్ రవీంద్రనాయక్, దేవదాస్, గణేష్, నరేష్, శ్రీకాంత్, లింగ, వినోద్ తదితరులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి: ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో స్థానిక ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్ పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించారు. కార్యక్రమంలో నాయకులు జింకల సురేశ్, జక్కి యాదగిరి, కుక్క అరుణ్, దుబ్బాక నరేశ్, వెంకటేశ్, సతీష్ తదితరులున్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



గుండాలలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

భువనగిరి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భువనగిరి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారం 31వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాయ కృష్ణ సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, నాయకులు రాజేష్, ఈర్ల ముత్యాలు, కోల్పుల వివేకానంద, కార్మికులు శంకర్, స్వామి, ఐలయ్య, అనిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడి, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేషం అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె లో ఆయన మాట్లాడారు. ఆరుట్ల కమలాదేవి- రామచంద్రారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉప్పల ముత్యాలు, కార్మికులు పెండెం సత్యపాల్, నోముల స్వామి, కూరెల్ల కిష్టయ్య పాల్గొన్నారు.

గుండాల: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం గ్రామ పంచాయతీ కార్మికులు గుండాలలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పరశురాములు, యాదగిరి, శ్రీను, సురేష్, ఇందిరా, శ్రీశైలం, రామకృష్ణ, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 31వ రోజు చేరింది. ఈ సందర్భంగా అడ్డగూడూరులో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్లయ్య, శివ, సోమన్న, అవిలయ్య, బీరప్ప, సజ్జు, నర్సింహ, చంద్రయ్య, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు 31 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికుల సంఘం నాయకులను చర్చలకు పిలిచి, వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాదారపు మల్లేశం, తుర్కపెల్లి సురేందర్, కొండే నర్సింహ, చేగూరి నరేష్, స్వామి, జంగయ్య, రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం కోరారు. శనివారం రామన్నపేటలో వారు గ్రామపంచాయతీ కార్మికల సమ్మెలో పాల్గొని మాట్లాడారు. సిరిపురం సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు కార్మికులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నకిరేకంటి రాము, శుభకోటి శ్రీనివాస్, బాబు, పాలెం స్వామి, ఆవనగంటి మహేష్, దొంతి నర్సింహ, గాదె ఎల్లయ్య, రమేష్, మంచాల రేణుక, కడారి శోభ, వసంత పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మోత్కూరు: మండలంలోని పనకబండ గ్రామంలో శనివారం రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, సర్పంచ్ తిరుమలేష్, ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, అకౌంటెంట్ సత్యవర్షిని, క్యాషియర్ నాగార్జున, మహేష్, యుగేందర్ పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేయించుకోవాలి

తుర్కపల్లి: రైతులు పంట వివరాలను నమోదు చేయించుకోవాలని ఏడీఏ పద్మావతి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలోని కోనాపూర్‌లో పంటల నమోదును, మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతు బీమా దరఖాస్తులను పరిశీలించారు. ఆమె వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గేశ్వరీ, ఏఈఓలు ఉన్నారు.

రెండవ ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

భువనగిరిటౌన్: రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎంలు శనివారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.31వేలతోపాటు టీఏ, డీఏ ఇతర అలవెన్సులు ఇవ్వాలన్నారు. వైద్య శాఖకు బడ్జెట్లో 10% నిధులు కేటాయించాలన్నారు. పీహెచ్‌సీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కవిత, ధనలక్ష్మి, నీలిమ, ఎండీ పర్వీన్, మంజుల, నాగమణి, మమత, అనిత, పద్మావతి, శ్రీలక్ష్మి, స్వరూప, జానకి, ఎండీ గౌసియా, వినోద, సంధ్యారాణి, నిర్మల, కవిత పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలి

రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

అడ్డగూడూరు: వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట వారు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. అనంతరం మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో ఏఎన్ఎంలు వెంకటరమణ, మరియారాణి, లలిత కుమారి, విజయ, రమ, గీత తదితరులున్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామానికి చెందిన పలువురు శనివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనతో సామాన్య ప్రజలు అధోగతి పాలవుతున్నారన్నారు. అవినీతి, కుటుంబ పాలన అంతమే లక్ష్యంగా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. వివిధ కారణాలతో పార్టీని వీడిన వారంతా నాయకులు, కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, నాయకులు దోర్నాల శ్రీనివాస్, బక్క నర్సింహ, బక్క ప్రదీప్, మేకల రాజు, తీగుళ్ల నర్సింహ, గోపనగోని శ్రీశైలం, నీల కొండల్, కృష్ణారెడ్డి, సాదిఖ్, శంకర్, వెంకటేష్ తదితరులున్నారు.

నిత్యావసరాల అందజేత



నిత్యావసరాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

బొమ్మలరామారం: బొమ్మలరామారం మండలంలోని సోలిపేట్ గ్రామంలో శనివారం రాబిన్ హుడ్ ఆర్మీ సంస్థ పేదలకు నిత్యావసర సరుకులు అందజేసింది. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకుడు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2లక్షల 20 వేల మంది వలంటీర్లతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ గౌడ్, సంస్థ ప్రతినిధులు గౌరవ్, ప్రియాంక, మనోజ్, స్వరూప్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్: కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలుష్య కారక పరిశ్రమలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బండారు నర్సింహ, ఎండీ పాష, రామేశ్వరి, గోశిక స్వామి, చీకూరి ఈదయ్య, బొడ్డు అంజిరెడ్డి, స్వామి, ఉషయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, జంగయ్య రాజు ఉన్నారు.

→ ఆలయానికి రూ.5లక్షల విరాళం

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి మోత్కూర్ మండల కేంద్రానికి చెందిన రాపోలు శేషాద్రి కుటుంబ సభ్యులు 5లక్షల విరాళం అందజేశారు. శనివారం వారు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాస్, ధర్మకర్తలు అశోక్‌కుమార్, రాజేశ్వర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

→ బీఎస్పీలో చేరిక

వలిగొండ: మండలంలోని రెడ్లరేపాకకు చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం బీఎస్పీలో చేరారు. ఆ పార్టీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు బాసాని మహేందర్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సుక్క శ్రీకాంత్, జువ్వి జైపాల్, పోలేపాక మౌనిక, బక్కారం లావణ్య, గుండు కృష్ణ, బద్దం గంగ, చేగూరి అజయ్, బద్దం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

→ ఈవీఎంలపై అవగాహన ఉండాలి

ఆలేరురూరల్: ఆలేరు మండలంలోని కొలనుపాక, శ్రీనివాస్‌పురం, పటేల్‌గూడెం గ్రామాల్లో ప్రజలకు కంట్రోల్, బ్యాలెట్, యూనిట్లు, వీవీప్యాట్‌లపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో కొలనుపాక సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏపీఎం మీన, సీసీ సరస్వతి, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌ఓలు, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

→ యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా ఈశ్వర్

బొమ్మలరామారం: శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా బొమ్మలరామారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికై య్యారు. మండల కేంద్రంలో శనివారం సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఐలయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా ప్రవీన్, నర్సింహ ఎన్నికైయ్యారు.

→ చేతి కర్రల పంపిణీ

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలోని 6వ వార్డు బాహదూర్‌పేటలో శనివారం వృద్ధులకు ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీలదేవి ఆధ్వర్యంలో చేతి కర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, కంసెర్ల నర్సింహ, బుజ్జయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు మండలంలోని రహీంఖాన్‌పేటలో శనివారం ఆరుట్ల కమలాదేవి- రామచంద్రారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి వృద్ధులకు చేతికర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుంప వెంకటమ్మ, ఎంపీటీసీ దుంప వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

→ నిరుద్యోగ భృతి ఇవ్వాలి

భువనగిరిటౌన్: ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారిలో బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జ్ పట్నం కపిల్, దయ్యాల కుమారస్వామి, నాగు వినోద్ కుమార్, రాళ్లబండి కృష్ణాచారి, బూర్గు మణికంఠ గౌడ్, తవిటి రాంరెడ్డి, గిసా కొండల్, బాల నరసింహ యాదవ్ ఉన్నారు.

→ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

భువనగిరిటౌన్: కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, గానబోయిన వెంకటేష్, బీరకాయల మల్లేష్, గోపగాని రాజు, ఇంజ హేమలత, సోమన సబితా, సామల భాస్కర్, దాసరి లక్ష్మయ్య, చిలువేరు అంజయ్య, పల్లె శ్రీనివాస్, సిమోన్, పుట్ట రమేష్, ముంతాజ్ బేగం, వసంత పాల్గొన్నారు.

→ వేతనాలు పెంచాలని వినతి

మోత్కూరు: మండలంలోని పనకబండ గ్రామంలో డైమండ్ చికెన్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న సూపర్‌వైజర్, వర్కర్స్‌కు ఒప్పందం ప్రకారం వేతనాలు అమలు చేయాలని కోరారు. శనివారం యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.నర్సయ్య, జి.శ్రీనివాస్, రమేష్, చంద్రయ్య, రాకేష్‌రెడ్డి, సంధ్య, మధు, సందీప్, రమాదేవి, అంజమ్మ, అంజయ్య, శ్రీరాములు, సుజాత, శంకరయ్య, హనుమంతు పాల్గొన్నారు.

కాందిశీకుల భూములను పేదలకు కేటాయించాలి



భూములను పరిశీలిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

చౌటుప్పల్: మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో ఉన్న కాందిశీకుల భూములను నిరుపేదలకు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌రామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో శనివారం కాందిశీకుల భూములను పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట నాయకులు కొండమడుగు నర్సింహ, గంగదేవి సైదులు, బొజ్జ బాలయ్య, మీసాల శ్రీను, గుండ్ల మహేష్, బోయ యాదయ్య, సాలయ్య, వెంకటేష్, తదితరులు ఉన్నారు.